సంక్షిప్త వార్తలు

గోనయ్య లేని లోటు తీర్చలేనిది



గోనయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సుహాసినిరెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని గోమారం గ్రామానికి చెందిన దివంగత నేత కాముని గోనయ్య లేని లోటు తీర్చలేనిదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి అన్నారు. మంగళవారం గోనయ్య తృతీయ వర్ధంతి సందర్భంగా గోమారంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి, నవీన్‌గుప్తా, కాముని శ్రీనివాస్, నర్సింహారెడ్డి, ఆంజనేయులు, గౌరీశంకర్, అనీల్, సోను, తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా జడకొప్పు ఆట



జడకొప్పు ఆట ఆడుతున్న గ్రామస్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రం కౌడిపల్లిలో మంగళవారం జడకొప్పు ఆటను ఉత్సాహంగా ఆడారు. ప్రతీ సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా జడకొప్పు ఆడటం ప్రత్యేకత. అందులో భాగంగా ఎస్సీ కాలనీ సమీపంలో గ్రామస్తులు తబలా వాయిస్తూ పాటలు పాడతూ కోలాటం ఆడుతూ జడకొప్పు ఆట ఆడారు.

బసవేశ్వరుని అడుగుజాడల్లో నడుచుకోవాలి



పూజలు చేస్తున్న సంఘం నాయకులు

రేగోడ్(మెదక్): మహాత్మా బసవేశ్వరుడి అడుగుజాడల్లో నడుచుకోవాలని వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షుడు బిజిలిపురం చిన్న వీరప్ప అన్నారు. మండల కేంద్రం రేగోడ్‌లో మంగళవారం బసవేశ్వరుని విగ్రహం వద్ద జెండా ఎగురవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పి.సంగప్ప, హన్మంతు, కే.సంగప్ప, మల్లికార్జున్, శంఖరప్ప, సంతోష్ కుమార్, సుభాశ్, శేఖర్ పాల్గొన్నారు.

శబరిమలకు అయ్యప్ప భక్తులు



మాల విరమణకు బయలుదేరిన భక్తులు

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని భస్వాపూర్ మల్లికార్జునస్వామి ఆలయం వద్ద 41 రోజుల పాటు అయ్యప్ప మాల ధరించిన మాలదారులు బుధవారం మాల విరమణకు శబరిమలకు బయలుదేరారు. కఠోర దీక్షతో మాలలు ధరించిన భక్తులకు గురుస్వాములు ఇరుముడి కట్టారు. అనంతరం శబరిమల కు ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు.

బాధిత కుటుంబానికి చేయూత



బాధితుడికి నగదును అందిస్తున్న యువకులు

కొల్చారం(నర్సాపూర్): క్రికెట్ మ్యాచ్ ద్వారా వచ్చిన నగదును సంగాయిపేట గ్రామ యువకులు బాధిత కుటుంబానికి ఇచ్చి అండగా నిలిచారు. మండలం పరిధిలోని సంగాయిపేట గ్రామానికి చెందిన పేద రైతు నగరం నవాజ్ ఇల్లు నాలుగు రోజుల క్రితం ప్రమాదవశాత్తు షాక్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. సుమారు రూ.2 లక్షల వరకు నష్టం జరిగింది. సంక్రాంతి సందర్భంగా గ్రామంలో ఎస్పీఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మంగళవారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించగా విజేతగా నిలిచిన జట్టుకు సంగన్న గారి మధుసూదన్ గౌడ్ రూ.20వేలు నగదును ప్రకటించారు. ఈ పోటీలో విజేత జట్టు సభ్యులు తమకు వచ్చిన మొత్తం నగదును బాధితుడు నగరం నవాజ్‌కి అందజేశారు. ఈ సందర్భంగా యువకులను గ్రామ పెద్దలు అభినందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగి బాలకిష్టరెడ్డి, మధుసూదన్‌గౌడ్, రాజు, టీమ్ మెంబర్స్ ప్రశాంత్ రెడ్డి, నర్సింలు నాగరాజు, కోటేశ్వరచారి, నిఖిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడాలి

– ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యవాహ నాగభూషణం



మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యావాహ నాగభూషణం

పెద్దశంకరంపేట(మెదక్): భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతీ ఒక్కరూ కాపాడాలని ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యవాహ నాగభూషణం అన్నారు. బుధవారం స్థానిక సరస్వతి శిశుమందిరంలో సంక్రాంతి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పండుగ విశిష్టతల గురించి వివరించారు. ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గతివిధులు, కుటుంబ ప్రభోదన్, పర్యావరణం, ధర్మజాగరణ, గ్రామీణ వికాస్, పౌరహక్కులు ద్వారా చేస్తున్న పనులపై స్వయంసేవకులు ప్రజలందరికీ వివరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు కోణం విఠల్, రాయిని మధు, సుభాష్‌గౌడ్, కందుకూరి రవీందర్, శివశంకర్, మల్లేశం, జశ్వంత్, జైహింద్‌రెడ్డి, సీతారం, సతీష్‌గౌడ్, శ్రీనివాస్, మధు, సంతోష్ తదితరులున్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

మిరుదొడ్డి(దుబ్బాక): మల్లన్న బండ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి-జంగపల్లి శివారులోని మల్లన్న బండపై మంగళవారం జరిగిన జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖ సహకారంతో ఆలయ సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.25లక్షల నిధులను మంజూరు చేయించినట్లు చెప్పారు. అలాగే తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి కమలాకర్, నాయకులు శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, సుమలత, శ్రీధర్ పాల్గొన్నారు.

సంతోషాల సంక్రాంతి



చేగుంటలో సంక్రాంతి ముగ్గులు వేస్తున్న మహిళలు



శివ్వంపేట(నర్సాపూర్): కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే సునీతారెడ్డి

జిల్లా వ్యాప్తంగా మంగళవారం సంక్రాంతి వేడుకలు వైభవంగా జరిగాయి. మంగళవారం సంక్రాంతి పండగ సందర్భంగా చిన్నా, పెద్ద తేడా లేకుండా గ్రామాల్లో గాలి పటాలు ఎగురవేశారు. మహిళలు రంగవల్లులు వేసి, పిండి వంటల తయారీలో నిమగ్నమయ్యారు.



చిలప్‌చెడ్(నర్సాపూర్): జగ్గంపేటలో..



వెల్దుర్తిలో ..



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్‌లో..



రేగోడ్(మెదక్): ముగ్గులు



మనోహరాబాద్(తూప్రాన్): దండుపల్లిలో..



చేగుంటలో భోగి మంటలు



మనోహరాబాద్(తూప్రాన్): పోతారంలో బహుమతులు అందిస్తున్న నేతలు

యజ్ఞశాలతో నూతన శోభ



యజ్ఞశాల నిర్మాణానికి శిలాన్యాసం చేస్తున్న వేద పండితుడు, వెంకటేశ్వరశర్మ

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలోని బగలాముఖీ శక్తిపీఠం వద్ద యజ్ఞశాల నిర్మాణంతో కొత్తశోభ సంతరించుకొనుందని ఆలయ భూదాత రమేశ్‌గుప్తా, మాజీ జెడ్పీటీసీ మహేశ్ గుప్తా అన్నారు. వేద పండితుడు, బగలాముఖీ ఉపాసకుడు శాస్త్రుల లక్ష్మీ వెంకటేశ్వరశర్మ దంపతులు రూ.30 లక్షల తన సొంత నిధులతో యజ్ఞశాల నిర్మాణానికి బుధవారం ప్రత్యేక పూజాలతో శిలాన్యాసం నిర్వహించారు. శృంగేరీ ఉభయ జగద్గురువులు ఆశీస్సులతో యజ్ఞశాల నిర్మించేందుకు సంకల్పించుకున్నట్లు వెంకటేశ్వరశర్మ తెలిపారు. దీంతో పాటు ఆలయం వద్ద సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శిల్పి శ్రీవాణిబాలసుబ్రహ్మణ్యం, శాస్త్రుల పురుషోత్తమశర్మ, శ్రీనివాస్‌గౌడ్, సూర్యకుమార్, సుదర్శన్‌గౌడ్, కొండల్, వెంకటేష్, పోచగౌడ్, అశోక్, విఠల్ ఉన్నారు.

ఆకట్టుకున్న సామూహిక నోములు



పెద్దశంకరంపేటలో నోములు ఆచరిస్తున్న ఆర్యవైశ్య మహిళలు

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక టీటీడి కల్యాణ మండపంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సామూహిక నోములు మంగళవారం ఆచరించారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య సీతారాములు, శివపార్వతులు, రుక్మిణికృష్ణులు, లక్ష్మీనారాయణుల కల్యాణోత్సవాలతో పాటు గణేషుడికి పూజలు చేశారు. అనంతరం పంచకల్యాణాలు, బృందావనం, గాజుల బండి నోములు నిర్వహించారు. దీంతో పాటు ఆయా ఇళ్ల వద్ద రంగురంగుల ముగ్గులు వేయడం, గాలి పటాలను ఎరగవేశారు.

నిజాంపేట మాజీ సర్పంచ్‌పై దాడి

నిజాంపేట(మెదక్): మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్‌పై ఒక వ్యక్తి దాడి జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళ్తే... స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్నపైడి శ్రీనివాస్ రెడ్డి వద్ద గతంలో చల్మెడ గ్రామానికి చెందిన వ్యక్తి బోమ్మెన చిన్న నారయణ అతని పొలంను పాలుకు తీసుకున్నాడు. పొలానికి సంబంధించిన డబ్బులు చెల్లించాలని శ్రీనివాస్ రెడ్డిని నిజాంపేట గ్రామశివారులో పెట్రోలు పోయించడానికి వచ్చినప్పుడు అడిగి విషయంలో గొడవ జరిగింది. ఈ విషయంపై ఇద్దరి మధ్య దాడి జరగడంతో శ్రీనివాస్‌రెడ్డికి తీవ్రగాయలయ్యాయి. దీంతో అతనిని సిద్దిపేట ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

నిధులు మంజూరు చేయండి

మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి



రోడ్డును పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే

పాపన్నపేట(మెదక్): కుర్తివాడ హనుమాన్ మందిర్ నుంచి దేవునిపల్లి(ఎంచె) వరకు రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి కోరారు. బుధవారం ఆయన స్థానిక రైతులతో కలసి ఎంచె రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 2005లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సుమారు 900 ఎకరాల పొలాలకు ఉపయోగ పడే రోడ్డు మంజూరు చేయించానన్నారు. ప్రస్తుతం ఆ రోడ్డంతా శిథిలావస్థకు చేరుకుందని, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు నడవడం కష్టంగా మారిందన్నారు. రైతులు అంబీర్ మోహన్, బ్రహ్మం, వెంకటేశం, సిద్ధిరెడ్డి తదితరులు ఉన్నారు.

సైబర్ క్రైమ్‌పై అవగాహన



మాట్లాడుతున్న ఎస్ఐ బాల్‌రాజ్

రామాయంపేట(మెదక్): సైబర్ క్రైమ్‌పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ బాల్‌రాజ్ సూచించారు. రామాయంపేటలోని బీడీ కార్ఖానాలో బుధవారం కార్మికులతో అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత కాలంలో అనేక రకాల మోసాలు జరుగుతున్నాయన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన సమాచారం, పిన్ నెంబర్ అడిగితే ఇవ్వొద్దని సూచించారు. సైబర్ క్రైమ్‌తో మోసపోయినవారు వెంటనే 1930 లేదా 100కు ఫిర్యాదు చేయాలన్నారు. ఏటీఎం సెంటర్లలో డబ్బులు డ్రా చేసుకోవడానికి వెళ్లే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులకు ఏటీఎం కార్డులు ఇవ్వొద్దని తెలిపారు.

ఫోన్ కాల్స్‌తో అప్రమత్తం

పాపన్నపేట(మెదక్): అపరిచితుల ఫోన్ కాల్స్‌తో అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ సంగన్న పిలుపునిచ్చారు. బుధవారం పాపన్నపేట సంతలో నిర్వహించిన సైబర్ నేరాల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గుర్తు తెలియని నంబర్ల నుంచి ఫోన్ చేసి, ఏదైనా ఓటీపీలు, బ్యాంక్ అకౌంట్ నంబరు అడిగితే చెప్పొద్దన్నారు. అనుమానస్పద సమాచారం కోరినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

ముగ్గులు వేయడం ఓ కళ

ఎమ్మెల్యే సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): వివిధ రకాల రంగులతో మహిళలు ముగ్గులు వేయడం ఓ కళ అని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. మండల పరిధిలోని గూడూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎమ్మెల్యే మంగళవారం రాత్రి బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న 32 మందికి జెడ్పీటీసీ మహేష్ గుప్తా చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, నాయకులు యాదగౌడ్, చంద్రగౌడ్, హన్మంత్‌రెడ్డి, భిక్షపతియాదవ్, శ్రీశైలంయాదవ్, భిక్షపతిరెడ్డి, లక్ష్మణ్, హన్మంతు, భాస్కర్, యాదగిరియాదవ్, నర్సయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నచ్చిన రంగాల్లో రాణించాలి

విద్యార్థులు వారికి నచ్చిన రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోమారం గ్రామానికి చెందిన ఎంసీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని శ్రామిత హైదరాబాదులో నిర్వహించిన పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి పొందారు. దీంతో బుధవారం ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఎమ్మెల్యే అభినందించారు.



శివ్వంపేట(నర్సాపూర్): గూడూర్‌లో ముగ్గులను తిలకిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

టోర్నమెంట్‌లు యువకులకు వరం



రేగోడ్(మెదక్): విజేతలకు నగదు, కప్‌ను అందజేస్తున్న నాయకులు

రేగోడ్(మెదక్): గ్రామీణ ప్రాంతాల్లో టోర్నమెంట్‌లు నిర్వహించడం యువకులకు వరమని పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్ అన్నారు. మండల కేంద్రం రేగోడ్‌లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన చెస్ టోర్నమెంట్‌లో విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎస్.దిగంబర్‌రావు, మాజీ ఎంపీటీసీ నర్సింలు, కోఆప్షన్ మాజీ సభ్యుడు చోటుమియా పాల్గొన్నారు.

టి.లింగంపల్లిలో..

మండలంలోని టి.లింగంపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బగిలి హన్మప్ప స్మారకార్థం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ రెండు రోజులుహోరాహోరీగా జరిగింది. టి.లింగంపల్లి గ్రామానికి చెందిన భస్వరాజ్‌కు మొదటి బహుమతి రూ.20వేలు, సిందోల్ గ్రామానికి చెందిన రవికుమార్‌కు రెండో బహుమతి రూ.10వేలను ఎస్ఐ పోచయ్య, నాయకులు శ్రీనివాస్, దేవరాజ్ అందజేశారు.

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

చిన్నశంకరంపేట(మెదక్): యువకులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని చిన్నశంకరంపేట మాజీ జెడ్పీటీసీ సురేందర్ నాయక్ అన్నారు. టీ.మాందాపూర్ తండాలో రెండు రోజుల పాటు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బుధవారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులకు తమ ప్రతిభను చాటేందుకు క్రీడా పోటీలు దోహదం చేస్తాయన్నారు. అలాగే గవ్వలపల్లి, ఎస్.కొండాపూర్, టీ.మాందాపూర్, చెన్నాయిపల్లి, నార్సింగి మండలం శేరిపల్లి గ్రామాల్లో కబడ్డీ, క్రికెట్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.



చిన్నశంకరంపేట(మెదక్): టీ.మాందాపూర్ తండాలో బహుమతులు అందిస్తున్న సురేందర్‌నాయక్

క్రీడలతో మానసిక ఉల్లాసం

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): క్రీడలతో మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి తెలిపారు. బుధవారం కౌడిపల్లి మండలం బుజీరంపేటలో యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విన్నర్ గోపాల్ టీం, రన్నర్ వెంకటేశం టీమ్ సభ్యులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం ఏర్పడుతుందన్నారు. క్రీడాకారులతో పరిచయాలు ఏర్పడతాయని తెలిపారు. దీంతో పాటు మండలంలోని గ్రామాలకు చెందిన లబ్దిదారులకు రూ. 13 లక్షల ఎల్ఓసీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు రఘువీరారెడ్డి, గోపాల్, రాములు, మాజీ సర్పంచ్లు రాజేందర్, యాదా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దంతన్‌పల్లిలో..

శివ్వంపేట(నర్సాపూర్): క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని కాంగ్రెస్ నాయకుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దంతన్‌పల్లి, కొంతన్‌పల్లి గ్రామంలో యువకులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేత జట్టుకు కరుణాకర్‌రెడ్డి బహుమతులతో పాటు నగదు అందజేశారు. పిల్లుట్లలో కాంగ్రెస్ నాయకుడు మురళీగౌడ్ క్రీడపోటీలు నిర్వహించి విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు.

బహుమతుల అందజేత

టేక్మాల్(మెదక్): మండలంలోని కాద్లూర్ గ్రామంలో సంక్రాంతి వేడుకలో భాగంగా బుధవారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో రాజేందర్ జట్టు గెలుపొందింది. విజేతలకు నిర్వాహకులు మొదటి బహుమతి రూ.10వేల నగదుతో పాటూ బహుమతిని, రన్నర్‌గా నిలిచినా నీల శ్రీనివాస్ జట్టుకు రూ.5వేల నగదుతో పాటూ బహుమతిని అందించారు. టోర్నమెంట్‌ను నిర్వహించిన సురేశ్ ఆర్గనైజింగ్ అందరూ అభినందించారు. ఐందులో రాజేందర్, లక్ష్మీనారాయణ, సిద్ధు, సురేశ్, మల్లేశం, నిఖిల్, శ్రీనివాస్, వంశీ, హరికృష్ణ, శ్రీనివాస్, సురేశ్, వెంకట్, యాదయ్య, నరేష్ చారి, రవి, శ్రీను, రాజనర్సింలు తో పాటు తదితరులు ఉన్నారు.



చిలప్‌చెడ్(నర్సాపూర్): గంగారంలో క్రికెట్ టోర్నీలో గెలిచిన జట్టు

యువత క్రీడల్లో రాణించాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మాజీ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలం గంగారం గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేత జట్టుకు రూ. 10 వేలు, రన్నరప్ జట్టుకు రూ. 5 వేల నగదును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతోనే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. యువత మొబైల్ గేమ్స్ కాకుండా, మైదానాల్లో ఆటలు ఆడాలన్నారు. యువకులు పాల్గొన్నారు.

ఎనగండ్లలో..

కొల్చారం(నర్సపూర్): మండలంలోని ఎనగండ్ల గ్రామంలో మూడు రోజుల నుంచి కీర్తిశేషులు వడ్ల మల్లయ్య స్మారకార్థం గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. సీనియర్ విభాగంలో ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో వడ్ల ప్రవీణ్ టీం, సాయిబాబా గౌడ్ టీం పోటీ పడగా ప్రవీణ్ టీం విజేతగా నిలిచింది. వీరికి నిర్వాహకులు ట్రోఫీని అందజేశారు.



కొల్చారం(నర్సపూర్): ట్రోఫీతో ఫైనల్ విజేత జట్టు



కౌడిపల్లి(నర్సాపూర్): బహుమతులు అందిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



టేక్మాల్(మెదక్): విజేతలకు బహుమతులను అందిస్తున్న నిర్వాహకులు, నాయకులు



శివ్వంపేట(నర్సాపూర్): దంతన్‌పల్లిలో బహుమతులు అందిస్తున్న నాయకులు